క్లుప్తంగా

బీసీల సమస్యల పరిష్కారానికి కృషి



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

ప్రొద్దుటూరు కల్చరల్ : రాష్ట్రంలోని బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ అనుబంధ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. రాష్ట్రంలోని జిల్లా, మండల స్థాయి అనుబంధ విభాగాల సభ్యులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రమంతా పర్యటిస్తానని ప్రకటించారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్సీ శాలువా కప్పి సత్కరించారు.

సెక్షన్ 30 అమలు

మైదుకూరు : మైదుకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 31వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల్లో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలను చేపట్టాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిర్వాహకులు 24 గంటల ముందు రాతపూర్వకంగా అర్జీ ఇచ్చి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరామర్శ

ఖాజీపేట : అనారోగ్యంతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ దళిత నేత దేవరాజును బుధవారం ఆ పార్టీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పరామర్శించారు. మండలంలోని రావులపల్లె పంచాయతీ పాటిమీదపల్లెకు చెందిన దేవరాజు కొన్ని రోజులుగా కడప లోని రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రెడ్యం ఆసుపత్రికి వెళ్లి దేవరాజును పరామర్శించి.. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తల సుబ్బరాయుడు యాదవ్, కమలకూరు కిరణ్, పోతల పిచ్చయ్య, మద్దూరు గంగన్న ఉన్నారు.

హాస్టల్ బియ్యం పక్కదారి

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలోని బియ్యాన్ని హాస్టల్ వాచ్‌మెన్ బాలరాజు బుధవారం అమ్ముకున్నట్లు స్థానిక సర్పంచ్ ఖాజావల్లి ఆరోపించారు. ఈ విషయాన్ని తహసీల్దారు బాలనరసింహులుకు తెలియజేశారు. విచారిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై బాలరాజును వివరణ కోరగా హాస్టల్ విద్యార్థులకు సెలవు కాబట్టి తాను హాస్టల్‌కు వెళ్లలేదని చెప్పాడు. విషయం తెలుసుకున్న బద్వేలు ఏఎస్‌డబ్ల్యూఓ రామయ్య హాస్టల్‌ను సందర్శించారు. విచారణ చేపడుతున్నామని, బియ్యం విక్రయించినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహాత్ముడి మార్గం అనుసరణీయం

బద్వేలు అర్బన్ : జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింస మార్గం అనుసరణీయమని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడవాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయికృష్ణ, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, యద్దారెడ్డి, పుత్తాశ్రీరాములు, కరీముల్లా, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..

గాంధీజీ 155వ జయంతి సందర్భంగా ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరురోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లురఘునాథరెడ్డి, రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంఈఓ సునీల్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, రీజనల్ కన్వీనర్, కో కన్వీనర్ సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో..

పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రిల జయంతి సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మీనాక్షిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లయ్య పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య వర్తక సంఘం, కోదండ రామాలయం, వీరభద్రస్వామి ఆలయ కమిటీలు, పట్టణ అభివృద్ధి కమిటీ, మహనీయుల ఆశయ సాధన కమిటీల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మతోన్మాదాన్ని ఎదురించిన మహాత్ముడు

మతోన్మాదాన్ని తుదిశ్వాస విడిచే వరకు మహాత్మా గాంధీ ఎదిరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ కొనియాడారు. గాంధీ 155వ జయంతి సందర్భంగా సీపీఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో భూపోరాట కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ సోషలిజమే స్వరాజ్య ఉద్యమ లక్ష్యమని ప్రజలను ముందుకు నడిపారని గుర్తుచేశారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా, సీపీఎం రూరల్ కమిటీ కార్యదర్శి డి.వెంకటేష్, రమణ, మహిళా సంఘం నాయకురాలు దుర్గమ్మ పాల్గొన్నారు.



బద్వేలు అర్బన్ : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

ఘనంగా గాంధీ జయంతి

కలసపాడు : స్థానిక అమ్మవారిశాల, ఎస్.కె. ఉన్నత పాఠశాలలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత గాంధీజీ, నెహ్రూల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య మండలాధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, ఎస్.కె. ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఖాద్రి, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, కరీముల్లా, ఎం.నాగరాజ, పూర్ణచంద్రరావు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళి

పోరుమామిళ్ల (అట్లూరు) : అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం బాషా, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్ముని జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఎంపీటీసీ ఇస్మాక్, ఉపసర్పంచ్ నాగేంద్ర ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు పాల్గొన్నారు.

కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో..

కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో బుధవారం మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్ ఆర్‌డీ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మహాత్ముడి సేవలను కొనియాడారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

ఏపీటీఎఫ్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

ఏపీటీఎఫ్, యూటీఎఫ్ సంఘాల నాయకులు వేరు వేరుగా బుధవారం పట్టణంలోని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్దిమానయ్య ఆధ్వర్యంలో పెన్షనర్స్ కార్యాలయంలో గాంధీ మహాత్ముని చిత్రపటానికి నివాళి అర్పించారు.



ఖాజీపేట : గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి డీఎల్

ఘన నివాళి

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయం వద్ద గాంధీ విగ్రహానికి సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ బాదుల్లా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్‌ఎం మరియమ్మ, సర్వేయర్ ముఖేష్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే దొరసానిపల్లె సచివాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ మునివర, గ్రామ పంచాయతీ కార్యదర్శి వరికూటి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మాడెం సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయంలో బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవను, అహింసా మార్గంను వివరించి ఆయన గొప్పతనాన్ని పలువురు కొనియాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజశేఖరరాజు, లైబ్రేరియన్ ప్రతాపుడు, రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ పాల్గొన్నారు.

జాతిపిత సేవలు మరువలేనివి

రాజుపాళెం : జాతిపిత మహాత్మాగాంధీ సేవలు మరువలేనివని ఎమ్మార్సీ అటెండర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గాంధీ విగ్రహ నిర్మాణ దాత నంద్యాల నాగభూషణం పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా రాజుపాళెంలోని మండల కాంప్లెక్సు కార్యాలయంలో గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలలు నివాళి అర్పించారు.

గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి

మైదుకూరు : జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మైదుకూరు : గాంధీజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



పోరుమామిళ్ల: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

డిగ్రీ కళాశాలలో..

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

స్వచ్ఛ భారత్ అందరి బాధ్యత

చాపాడు: మహాత్మా గాంధీ సంకల్పం కోసం స్వచ్ఛ భారత్ కోసం ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌నాయుడు సూచించారు. మండలంలోని పల్లవోలులో బుధవారం భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, కడప నెహ్రూ యువ కేంద్రం, సీబీఐటీ కళాశాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాన్సన్, సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ నాగర్జున, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి పాల్గొన్నారు.

మహాత్మునికి నివాళి

స్థానిక మండల పరిషత్ కార్యాలయం, గ్రంథాలయంలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, గ్రంథాలయంలో పంచాయతీ కార్యదర్శి ధనుంజయ, గ్రంథాలయ అధికారి శివశంకర్ లు గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



చాపాడు: మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో సీబీఐటీ విద్యార్థులు, అధికారులు



ప్రొద్దుటూరు : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సర్పంచ్ శివలక్ష్మి

ఖాజీపేటలో..

ఖాజీపేట : ఖాజీపేటలో గాంధీ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఖాజీపేట కూడలిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అలాగే మాల మహానాడు నాయకుడు రమణతో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్వచ్ఛంద్ర సంస్థ నాయకులు గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి మల్లికార్జున, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపు

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఉపాధి కార్యాలయంలో సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో 2025–26 సంవత్సరానికి సంబంధించిన పనులను గుర్తించారు. ఈ సందర్భంగా ఏపీఓ కృష్ణ మాట్లాడుతూ మండలంలో సోమిరెడ్డిపల్లె పంచాయతీలో గత ఏడాది జరిగిన పనుల గురించి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వెలుగు సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలలో..

కాశినాయన : మండలంలోని పిట్టిగుంట ఎంపీపీ పాఠశాలలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత జి.రమణారెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతోనే ఖైదీల్లో మార్పు

బద్వేలు అర్బన్ : జైలులో ఉండే ఖైదీలకు సత్ప్రవర్తనతో మార్పు రావాలని సివిల్‌జడ్జి వై.జె. పద్మశ్రీ పేర్కొన్నారు. గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా బుధవారం సబ్ జైలులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కూడా స్వాతంత్ర్య కోసం జైలు జీవితం గడిపి, జైలులోనే ఎంతో నైపుణ్యాన్ని పెంచుకున్నారని గుర్తుచేశారు. అంతకుముందు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు అందజేశారు. సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో..

గాంధీజయంతి సందర్భంగా కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్‌జడ్జి వై.జె.పద్మశ్రీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.బ్రహ్మారెడ్డి, న్యాయవాదులు, మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బెస్ట్ హెల్త్ క్లీనింగ్ వర్కర్లుగా మున్సిపల్ సిబ్బంది తేళ్ల ఓబయ్య, రామయ్యలతో పాటు కోర్టు మసాల్చీలు సుధారాణి, కల్యాణిని సత్కరించారు.



మున్సిపల్ సిబ్బందిని సన్మానిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

బి.కోడూరు : ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలలోనే గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించుకోవాలని డ్వామా పీడీ విజయకుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దుళ్లపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథక పనుల రూపకల్పనకు సంబంధించిన గ్రామసభలు ఎంపీడీఓ భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ఉపాధి హామీ నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధి హామీ నిధులతో మండలంలో ఇప్పటి వరకు అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఏపీడీ ఆనంద్, ఉపాధి ఈసీ ఖాజా, ఏపీఓ రాజా, వాటర్‌షెడ్ పీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాటర్‌షెడ్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి విత్తన నమోదు ప్రారంభం

రాజుపాళెం : రబీ సీజన్‌లో శనగ పంటను సాగు చేసే రైతులు సబ్సిడీ శనగల కోసం గురువారం నుంచి రిజిస్ట్రేషన్‌లు (నమోదు) చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎస్.శివరామ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లోకి వెళ్లి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పొలం ఎవరి పేరుమీద ఉందో వారే వెళ్లాలని, ఆధార్ కార్డు జిరాక్సు, సెల్ ఫోన్ ను తీసుకు వెళ్లాలని తెలిపారు.

ప్రొద్దుటూరుకు పోదాం.. దసరా చూద్దాం

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : దసరా ఉత్సవాలను నిర్వహించడంలో రెండో మైసూరుగా ఖ్యాతి గడించిన పుత్తడిపురం ప్రొద్దుటూరు పట్టణం దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు పట్టణంలోని పలు ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. గురువారం నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో అన్ని ఆలయాల వద్ద దసరా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. పట్టణంలోని పలు ఆలయాలు టెంపుల్ సెట్టింగ్, కలకత్తా సెట్టింగ్, గుడియాతం వంటి కళ్లుమిరిమిట్లు గొలిపే పందిరి సెట్టింగ్‌లతో, రంగురంగుల ఎల్‌ఈడీ లైటింగ్ డెకరేషన్, భారీ విద్యుత్ ఎల్‌ఈడీ ఆర్చీలతో నూతన శోభను చేకూర్చారు. పట్టణంతో పాటు పలు చెందిన కళాకారులు ఉత్సవాలకు మరింత శోభ చేకూర్చేలా రూపొందించారు. ఆలయాల గోపురాలపై ఎల్‌ఈడీ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి వీధులలో లైటింగ్ డెకరేషన్‌తో అందంగా తీర్చిదిద్దారు. వీధుల్లో రంగురంగుల విద్యుత్‌దీపాలను ఏర్పాటు చేశారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆకట్టు కునేలా పరిదిరిని తీర్చిదిద్దుతున్నారు. పట్టణానికి చిహ్నమైన అమ్మవారిశాల గాలి గోపురాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహాలక్ష్మీసమేత చెన్నకేశవస్వామి ఆలయంలో టెంపుల్ సెట్టింగ్, శివాలయం రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ, రతనాల వేంకటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి, చౌడేశ్వరి తదితర ఆలయాల వద్ద ప్రత్యేక పందిళ్లు, సెట్టింగ్‌లను సుందరంగా రూపొందించారు. ఉదయం వేళల్లో ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజాకార్యక్రమాలతో పాటు జపహోమాలు వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్నాయి. సాయంత్రం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

దసరా ఉత్సవాలు ప్రారంభం ఇలా..

శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఆలయం నుంచి 102 మంది ఆర్యవైశ్య సుహాసినులు గురువారం ఉదయం 7.20గంటలకు వేదపఠనంతో నవగంగ తీర్థములు శ్రీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయానికి తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమ్మవారిశాల నుంచి మంగళవాయిద్యాలతో బయల్దేరి తెల్లాకుల శివయ్యగారి శ్రీనగరేశ్వరస్వామి ఆలయం నుంచి కన్యకాపరమేశ్వరి దేవి పురాణాన్ని ఆర్యవైశ్యులు తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. చెన్నకేశ్వస్వామి ఆలయ ఉత్సవ కమిటీ వారు పాతబస్టాండ్‌లోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి, అగస్త్యేశ్వరస్వామి ఆలయం రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ వారు రాజీవ్ సర్కిల్‌లోని శివాలయం నుంచి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయం వారు శివాలయం నుంచి, రాజరాజేశ్వరి దేవి ఆలయ కమిటీ వారు ఆంజనేయస్వామి ఆలయంనుంచి కలశ పూజ చేసి, ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్లు, కళాబృందాలతో ఆలయానికి తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.



అమ్మవారిశాల వద్ద ఆకట్టుకునేలా పందిరి



ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీ మహాలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు

స్థానిక పాతమార్కెట్‌లోని శ్రీ మహాలక్ష్మీ సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో 34వ దసరా ఉత్సవాలను గురువారం నుంచి 12వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయంలో బుధవారం శరన్నవరాత్రులకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల భక్తుల సహకారంతో ప్రతి ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఆదిలక్ష్మీదేవి, 4న ధాన్య లక్ష్మీదేవి, 5న ధైర్యలక్ష్మి, 6న గజలక్ష్మి, 7న మోహినీ వనవిహారిణి, 8న సంతాలక్ష్మి, 9న సరస్వతీదేవి, 10న కాళింగమర్దిని, 11న ధనలక్ష్మీదేవి రూపంలో అమ్మవారికి అలంకారం చేస్తున్నామని తెలిపారు. అలాగే 12న విజయదశమి సందర్భంగా విజయలక్ష్మి అలంకారంలో శమీదర్శన గ్రామోత్సవం మంగళ వాయిద్యాలు, కళాప్రదర్శనల మధ్య వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

భీమేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

మైదుకూరు : మైదుకూరు పట్టణంలో శ్రీ పార్వతి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో గురువారం నుంచి దసరా ఉత్సవాలను నిర్వహించనున్నారు. శ్రీమాధవరాయస్వామి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో ఆలయంలోని శ్రీపార్వతి దేవికి ప్రతి రోజు వివిధ ప్రత్యేక అలంకారాల్లో పూజలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. అభిషేకాలు, హోమాలు ఉంటాయని వివరించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో గురువారం నుంచి శరన్నవరాత్ర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విశ్వనాథుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యాదాల వెంకట సుబ్రమణ్యం, కోశాధికారి దుద్యాల అచ్యుత రామారావు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.